# సూతికాభరణం

గతించిన అయిదు రోజుల ఆవేదనా మమ్మల్ని మౌనవ్రతుల్ని చేసింది. మరింత దగ్గరగా జరిగిజరిగి, ఒకర్నొకరం అంటిపెట్టుకు పోతున్నాము.—

నిమిషాలలోని సెకండ్లు పీనాసి మనిషి చేతిలోని రూపాయలమాదిరి వెచ్చింప బడి పోతున్నాయి.

ఆసుపత్రి వరండాలోని వీపులేని బల్ల మీద శివరాత్రి చేస్తూ ఒకర్నొకరము కావలి కాసుకుంటున్న ఇద్దరు జీవాలము!

మాకు అల్లంతదూరంలో, రెండువరండాల మలుపుల మేరలోవున్న ప్రసూతి శాల మా మనసేంద్రియాలకు అవధి.

వరండాల పొడుగు వెడల్పులేకాక, దానిమీద పరచబడిన నాపరాతి పలకల వైశాల్య స్వరూపాలదగ్గర్నుంచీ కొలిచి కొలిచి, పరిచయాన్ని ప్రేమగా పరిణమింపజేసికొని, ఆ ఆవేశంతో ఆసుపత్రినే దేవాలయంగా భావించుకొని అనేక ప్రదక్షిణలు సమర్పించుకున్నాను— ఎముకలు కీచుకీచుమనే కరడు గట్టుకు పోయే చలిగాలిమంచులో!

అయినా, నా ఫాలతలాన్ని ఊటలూరుతున్న స్వేదబిందువులు కనుబొమలు దాటి కణతలు దాటి దిగిరాలేక అక్కడనే చారికలుగా మిగిలిపోతున్నాయి.

వరండాలో ఏకాంతమనుభవిస్తూ మూలుగుతున్న మసిబారిన దీపం నాకు రామనామ తారకమయి నాలోని లోలోని తాపాన్ని వెలుపలికి పెల్లగిస్తోంది.

తన ఏకాగ్రత నంతనీ చేతిగడియారం మీదనే కేంద్రీకరించుకుని సాధన చేస్తున్న నామామగారి సమీప సహవాసం ఎందుచేతనో నాకు అలసట కలిగించసాగింది. అదే బల్లమీద ఇక కూర్చొన లేకపోయాను.

వరండాకు కుడిచివర సగంవిరిగిన కాలితో జవజవ లాడుతున్న కుర్చీమీదికి నా శరీరభారాన్ని బదలాయించేను. ప్రసూతి గదిలోని మూలుగులనిడివి ఇక్కడికి స్పష్టంగానే వినబడుతోంది.

లోని యాతనకూ బయటి నిరీక్షణకూ ఈవరండా ఒకపొలిమేర. ... ఇది దాటి మొగజాతి లోనికి పోరాదుట !......

"ఇంకొక్క అరఘంట ... !" చేతిగడియారం మీదనుంచి దృష్టిని ఎదురుగా వేలాడుతున్న లైటుమీదికిపోనిచ్చి, మామగారు పైకి చదివిన మంత్రం: "పురుషు రాకుండావుంటే బాగుండును ... ఒక్కర గంట......"

నాకు కొరకొరలాడింది. అయిదురోజుల నుంచీ ఆమె మరణ బాధపడి పోతోంది. ఇక కొంప మునిగిపోతుం దేమోననే విషమ పరిస్థితి వచ్చేసరికి అర్ధరాత్రివేళ ఎకాయెకీని ఆమెను తీసుకువచ్చి ఆసుపత్రిలో పడవేశాను.

"నయమే — సమయానికి తెచ్చేరు" అన్నది రోగినిచూస్తూ డాక్టరు, "ఏమాత్రం ఆలస్యమైనా కొంపమునిగి పోయేదికదా—"

ఇప్పటికీ మూడుగంటలనుంచీ నర్సులూ డాక్టరూ ఆమెని కనిపెట్టుకుని చూస్తూ వున్నారు.

ఆమె మూలుగులు — ఆగదినిదాటి, వరండాలలో నడిచి,నన్ను దూసుకుపోయి, ఆసుపత్రి ఆవరణదాటి ... రోడ్డుప్రక్క నిద్రాముద్రితమైవున్న చెట్లచిటారు కొమ్మల ఆకులమీద తూగి, చీకటి ముసుగులలో

## ప్రభాత

విలీనమయి, దురాన చక్రవాళంలోని మంచు మబ్బులను తాకి...... తిరిగి తిరిగి వర్తులాలై రంయ్ రంయ్‌మంటూ మరికొంత సేపటికి నా దగ్గరకేవచ్చి నా చెవిలోసుళ్ళు తిరుగుతున్నాయి.

ఈ మూలుగు దొంతర్లు ఒకదాన్నొకటి తరుముకొంటూ నన్ను నుసి చేస్తున్నాయి.

—ఈ పడుతున్న యాతన చాలదా? దీనికి అవధిలేదా?... ఇంకో అరగంట ఆగాలిట!

మామగారి సణుగుడు నాకువినబడింది:

"...మూలా నక్షత్రం వెళ్ళిపోతుంది... ఒక్కరగంట!"

ఏదో పిచ్చిమనిషి! ఏం మనిషి? ఈ మూలలు నక్షత్రాలూ ప్రాణాలు రక్షిస్తవా? నయమే— ఈయన ఆ డాక్టరమ్మకు బదులు అక్కడ నిలబడిలేడు!

ఆయనమీద నాకు ఈమాటు అసహ్యమే పుట్టుకువచ్చింది.

ఇంతలోనూ ఆయన మెల్లిగా తన బరువైన ముఖం నావేపు తిప్పేరు. ఎంతో గంభీరంగా దబ్బపండు చాయలో వుండే ఆయన ముఖం, ఆ మసక వెలుతురులో అప్పడాల పిండి ముద్దలాగుంది. తల్లిలేని తన కూతురి ఛాయ ఆయన కనుకొలకులలో మెదులుతూ వుంది.

నాకో పదిగజాల దూరంలో ఆయన ఒంటరితనం అనుభవించలేక పోయాడు. మెలమెల్లగా నాదగ్గరకువచ్చి, స్తంభానికి చేరగిలపడిపోయాడు; కొంత నైతికశక్తి సహాయం కోసం.

పాపం! ఆయనా పడుతున్నాడు! కూతురు కష్టపడుతోందని తెలియగానే అన్ని పనులూ ఆపుకుని మద్రాసునుంచి వాలేడు. పెద్దవాడు. బాధను బిగపట్టుకో గలుగుతున్నాడు. అంతే!

ఎంత ఏమయినా – కన్నబిడ్డగదా – తల్లి లేనిది – ఒక్కతి!...దగ్గరగా అమ్మమ్ముండొచ్చు...అత్తగారుండొచ్చు ... ఇంకో ఇందరుండొచ్చు...

"ఎందరుంటేనేమి – ఎంత డబ్బుంటేనేమి – తల్లిలోటు తీర్చగలమా?" అన్న మా అమ్మమాటలు నాకు గుర్తుకు వచ్చేయి.

మే మిద్దరం ఒకరికొకరం మూగ సానుభూతి చదువుకుని దూరంగా ఆకాశంమీది నక్షత్రాలను పరామర్శిస్తున్నాం.

కొంతసేపటికి మా అమ్మ వచ్చింది...

"ఇంకా టైం తీసుకుంటుంది..." అని నసిగింది.

నా ముఖంలోవున్న ప్రశ్నల పరంపరని చూసి ఆమె అనసాగింది:

"తొందరపడరు నాయనా—ఎంత ఆస్పత్రిలో ఐనా...కాన్పు సజావుగా దానంతటది రావలసిందే! ఇంక, కాలం కర్మం కలిసిరాక అడ్డం తిరిగితే అప్పుడు చెయ్యి చేసుకుంటారేగాని – బలవంతాన్ని కాన్పు చెయ్యరు నాయనా..."

"మరి...బాధ...?"

"పడాలి...!" మెల్లిమెల్లగా నాకు నచ్చచెప్పసాగింది. "తొలిచూలు కాబట్టి కొంచెం ఎక్కువ...ఏమాత్రం తొందరపడినా పెద్దప్రాణానికే ముప్పం వస్తుంది.."

ఆ మాటలకు నా గుండె ఝల్లుమంది. నోరు మూతపడింది.

అమ్మ అంటోంది :

"నెప్పులు అంతకంతకు తగ్గిపోతున్నాయి. పెద్ద డాక్టరు కూడా వొచ్చి చూసి ఫరవాలే దన్నాడు."

"ఇప్పుడు నెప్పులే రావడం లేదా—?" అన్నారు జేవురించిన ముఖంతో మామగారు.

"వొస్తున్నాయి...తగ్గుతున్నాయి... వాళ్లుపడే జాగ్రత్తలు పడుతోనే వున్నారు.

★ సూతికాభరణం ★

అసలు కొన్ను నొప్పులు దానికింతవరకూ రానే లేదు..... ఇందాకా అయిదారు వొచ్చేయి కాని, అలా ఇంకొన్నప్పు గబగబా వొచ్చేస్తే కాన్పొచ్చేసేది..."

"నీరస పడిపోయిందనుకుంటూ—"

"అయిదు రోజులు..."

"లోపల శిశువు—?"

"బాగానే వుంది. అడ్డం తిరిగిందో యేమో – ఏదో ఇంజక్షనిచ్చేరు...ఎంతసేపూ...ఫరవాలేదులెండి.. పిల్ల ఊరికే గాభరాపడిపోతోంది. నిస్త్రాణ పడిపోతోంది."

ఇందాకా ఒక గంటక్రితం నోరుచేసుకుని అడిగేను. దానికి అమ్మ యిచ్చిన సమాధానం: "ఇలా నువ్వు రాకూడదు నాయనా .. ఇంటికెళ్ళి పడుకో—మేమంతా వున్నాముకదా...". సలహా అతి చక్కనిది. ఇంకా ఒకపక్క నాకు గుచ్చుకుంటూనే వుంది.

ఇప్పుడుకూడా అమ్మ మామగారూ అదే సలహాను అంచెచెసి సంతృప్తి ప్రకటించేరు.. నాకుమాత్రం నవ్వూ ఉక్రోషం వచ్చేయి—

ఆ మనిషి, శరీరాన్నంతని అంగుళమంగుళమూ యెరుగుదునే! నన్నే చూడనియ్యరాదు కాబోలు!

వాళ్ళిద్దరూ నన్ను మరచిపోయి ఏవేవో పురిటినిగురించిన సాంకేతిక వ్యవహారాలు కొంతసేపు మాట్లాడుకున్నారు.

గేట్లోంచి ఒక బండి లోపలికి తోసుకుంటూ వొస్తోంది...

"ఎవరో కాన్పుకేసు. ." అనుకుంటూ అమ్మ లోపలికి వెళ్ళిపోతోంది—

"శిరోదయం కాగానే టైముచూడండి ...కబురు చెయ్యండక్కగారూ!" అన్నారు మామగారు

బండిలోంచి దిగేరు...ఒక ముసలావిడ ...ఒక అమ్మాయీ.. పదహారేళ్లకంటే వుండవు. లోనుండి ఒక నర్సువచ్చి అమ్మాయి రెక్కపట్టుకుని నడిపించసాగింది .. వరండాలో నాప్రక్కనించె వెడుతున్నారు.

పాలిపోయి, గాలిలో ఈదుకుపోతున్నట్లు, అగ్నిపర్వతాలనే మింగివేస్తున్నట్లు కనపడుతోందా అమ్మాయి. ఏదో సామానుతో ముసలావిడ కూడా లోపలికెళ్ళింది.

మరికొంత సేపటికి ఇంకో ఇంత సామానతో ఒక మరీ ముసలాయన వచ్చి, బండివాడిని పంపించేసి, మామగారికి కాస్త దూరంగా బల్లమీద చదికిలపడ్డాడు.

—ఈయనికి మనవరాలు కాబోలు... లేక కోడలో!

ఈ సమయానికి ముసిలి నర్సు నా దగ్గరకు వచ్చింది. మెల్లగా అన సాగింది:

"మీరేమీ దిగులుపడకండి...కేస్ సీరియస్ దే...ఇద్దరి ప్రాణాలూ నిలపెట్టడానికే మేం ప్రయత్నాలు చేస్తున్నాం. పెద్ద డాక్టరుగారు కూడా ఆ టెండపుతున్నారు..."

"అంత సీరియస్సా?" అన్నా, నోట్లోంచి మాటలు పెల్లగించుకుంటూ... నేననుకున్నంత పని జరుగుతోంది...ఈ కడుపు రాకపోయినా బాగుండును.

ఏమిటో—ఈ ఆడాళ్లకి పెద్ద తాపత్రయం. పిల్లలు కావాలని. ఇరుగు పొరుగుల పిల్లల్ని పోగుచేసుకుని వాళ్లని సింగారించి ఆనందించడం. స్వతంపిల్లలు రాబోయేసరికి ఒకసారి చావడానికి సిద్ధపడడం...

ఒక్కసారి చచ్చిపోవడం ఒక విధంగా ఆనందించే విషయమే. చావులో కూడా సౌందర్యం వుంది; కవిత్వమూ వుంది.

పురిటి చావు ఒక చిత్రవధ. పిల్లలు పుట్టడం, తల్లి బతకడం ఒక పెద్ద లాటరీ!

"మీకు చెప్పడం మాకు విధాయకం..." నర్సు అనసాగింది. నేను గుడ్లు నేలకు వప్పగించి వింటున్నాను.

"గత్యంతరం లేకపోతే తల్లి ప్రాణం కోసమే పాటుబడతాం..."

ఒక్క క్షణం ఆగిపోయాను: "ఆపరేషన్—"

"అవును...తల్లి ప్రాణానికి ఏవిధమైన అపాయమూ రానియ్యం."

విమానంలో కూర్చున్నాను. ఒక్కసారి హిమాలయ పర్వతాలమీద సంచరించి చంద్రలోకంలో వాలేను.

"సరే" అన్నాను, తలయెత్తి చూశాను. నర్సు వెళ్ళిపోయి చాలా సేపయింది!

*  *  *

తెల్లవారిపోతోంది...

మామగారేదో చెపుతున్నారు. ఆ ముసిలాయన వింటున్నాడు; ముళ్ళమీదకూర్చుని! ఇంకెక్కడ కూర్చోగలడు?

అపవిత్రులకి సంయోగం చేసేటప్పుడే ఇన్ని ముళ్ళమొక్కలని పుదాకుల్లో పారవేస్తారు. అగ్నివాలక, అంతా పూర్తయింతర్వాత, ఆవరణలో ఎదుగుతున్న పచ్చగడ్డిమీద అతిసేర్పుగా పక్షేరుకాయలు చెవచల్లుతారు.

ఈ ముళ్ళతోనే ఆసుపత్రి నాతావరణం పూర్తికాదు.

రేపు బ్రహ్మదేవుడు స్వయంగా వచ్చి శ్రీమతి సరస్వతిగారికి మన ఆసుపత్రి పురుడు పోయించవస్తే, ఏ మూలకూర్చుంటాడు?—ఆ ముళ్ళమీదనే.

ఆ ముసిలాయన బాధ నా కర్థమవుతుంది: ఆ పిల్ల భర్తకూడా దగ్గర లేడు. అతనికి ఎవరూ లేరుట. ఎక్కడో చదువుకుంటున్నాడుట...ఈమె పసిపిల్ల! నిండాపదిహేనేళ్ళైనా లేవు. చాలాబలహీనంగావుంది, కాన్పుకు తట్టుకోలేనట్లు కనపడుతుంది పాపం—ఏదో సామాన్య కుటుంబీకులు.

అందుకనే మేము మొదటినుంచీ ఎంతో జాగ్రత్త తీసుకున్నాము. అప్పటి కప్పుడు డాక్టరుకు చూపిస్తూ తీవ్రమైన ట్రీట్మెంటు చేయిస్తూనే వచ్చేను. అయితేమాత్రం ఏమి చెయగలుగుతున్నాం?...

పురిటిగదుల్లోంచి ఏవిధమైన చడీ చప్పుడూ వినపడడం లేదు. ఒకవేళ అంతా సొమ్మసిల్లి నిద్రపోతున్నారేమో—శ్రీకృష్ణభగవానుడు పుట్టిన నాటి రాత్రివలె!

ఇన్—పేషెంట్సు తాలూకు పరిజనులు అలికిడి చేస్తూ అటూఇటూ పచార్లు చేస్తున్నారు ఒక 'తోటీ' వాడు వచ్చి వరండా చిమ్ముతున్నాడు.

నా కంతకంతకూ నైతికశక్తికూడా క్షీణించిపోయింది. ఇందాకటినుంచి కూర్చున్న కుర్చీమీదకూడా నాకుస్సు ఇరుకుగాకుందేమో తోంది

ఇద్దరు నర్సులు డ్యూటీచాలించుకుని వెళ్ళిపోతున్నారు. అందులో ఒకామె నన్ను కళ్ళతో పలకరించింది.

...చక్కగా వుంటుంది—బొద్దుగా . కులంగోత్రం తెలియదు క్రిస్టియన్మాత్రం కాదని మనసులో ఏదో అనిపిస్తుంది—

ఆమెను చూసేసరికి, ఇంతవరకూ పద్మాసనంమీద యోగముద్రలో నిద్రిస్తున్న నా పురుషత్వం ఒక్కసారి కొలుకదపినట్లయింది. ఒక్కొక్క స్త్రీని చూసేసరికి పురుషుడూ విపరీత పురుషుడుగానూ స్త్రీ విపరీత స్త్రీగాను మారుతారు

ఈమెకూడా ఎప్పుడో ఒకప్పుడు


## కుమారి మాత్రలు

(India Govt Regd)



యే పరిస్థితిలోనైనా నరె ఆలస్యమైన, లేక నిలచిపోయిన ఋతుష్టను వెంటనే క్రమపరచును. బాధలు కలుగనీయదు.

Normol రు. 3/-
Special రు 5/- Extra Special రు 8/-
(వి. పి అదనం)

Mrs. P. Devee F. D. S. (P. A) Calcutta-40.
Stockist. ఇండో మెడికల్ సప్లయిస్,
29, వైద్యనాధ మొదలివీధి, మద్రాసు-1.

ప్రసూతి బల్లమీద క్షణాలను గుణించు కుంటూ పడుకుని వుంటుందా? రోజుకు పది పదిహేను బాలెంతలపాట్లు కళ్ళారా చూస్తున్న ఈమె పెళ్ళిచేసుకుని పిల్లల్ని కంటుందా?

అందుచేతనే కాబోలు అనేకమంది నర్సులు కన్యలుగానే దిగపడిపోతారు!

వీరి మానసిక ప్రవృత్తికి ఒక సమంజస మైన వ్యాఖ్యానం మనకు దొరుకుతుంది. కాని, వీరికి అప్పచెల్లెళ్ళయిన పంతులమ్మల విషయంలో అంత సులభగ్రాహ్యం కాదు. అనేకమంది పంతులమ్మ కన్యలు కూడా మనకు కనపడుతూనే వున్నారు.

పూర్వం ఒకానొక సందర్భంలో నే నొక నర్సును వివాహం చేసుకోవాలని అభి లాష పడ్డాను. ఆమె అందచందాలకు ముగ్ధున్నయి కాదేమో - డ్యూటీలో పూర్తిగా లీనమైపోయే ఆమె గుణమే కారణ మనుకుంటాను...అదే విధంగా ఒక పంతు లమ్మగారిని కూడా అనుకున్నాను. కాని, ఒక టెలిఫోన్ అమ్మాయి మాత్రం నాకోసం ఎంతో అభిలాష పడేందని దిరిమిలాని విన్నాను.

మొదటి ఇద్దరూ ఎందుచేతనో పెళ్ళి అనే పచ్చి వెలక్కాయకి మాత్రం ఇష్టపడి నట్లు కనపడరు—ఏమైతేనేమి, వర్తమాన కాలంలో ప్రసూతి టేబిల్ మీదున్న అమ్మాయినే పెళ్ళిచేసుకోవడం జరిగింది. అలాగే వుంటాయి పెళ్ళిళ్ళు ..

టకటకమంటూ వెళ్ళిపోతోంది నర్సు. లోని సమాచారం రవంతైనా నా చెవిని పడవేస్తుందేమోనని ఆశతో - ఆమె నడు స్తున్న దిక్కు - రెండడుగులు వేశాను. నోరు విప్పి అడగడానికి గొంతులో కుంకుడు కాయ లుండిపోయాయి!

అంతమాత్రం సభ్యత పాటించకుండానే ఆమె వెళ్లిపోయింది...పాపం! వాళ్ళకి ఇది నిత్య పరిపాటి. ఆమెకు నావంటి ప్రియులు వెలుకు పదిమందుంటే చాలు.. ఉద్యోగా నికి రాజీనామా ఇస్తుంది.

గత్యంతరం లేక మామగారి ముఖం కేసి చూశాను. ఆయన కోరుకున్న అరగంట దాటి గంటన్నర అయింది. కొంతసేపటి నుంచి ఆయనకూడా నిక్కచ్చిగా కంగారు పడిపోతున్నాడు. గడియారం కేసి చూడడం మానివేసి ఆ దృష్టిని ఎక్కడో మానసిక ప్రపంచంలోని ఒక సూక్ష్మాతి సూక్ష్మ బిందువుమీదికి బలవంతాన్ని పోనిస్తు న్నాడు.

ఉన్నట్లుండి - లోపల్నుంచి - గబగబా కొన్ని పిచ్చికేకలు...ఏడ్పు...కీచులాట... ఆయుదారు కంఠాల జంత్రసమ్మేళనం... ఒక్క మూలుగు ఒక యుగం పొడుగున సాగి అంతమయ్యింది.

నా గుండెల్లో దడ ఆగింది. మామగారు ఒక్క వురకలో నన్ను త్రోసుకుని ఒక గజం ముందుకువెళ్ళి నిలుచున్నారు. ఆయన స్నానం పూర్తిచేసినట్లున్నారు. నా కాళ్ళ సత్తువ కరిగిపోవడంవలన కుర్చీలో కూలపడే వున్నాను.

ఒక నర్సు గబగబా వచ్చింది— "మొగ పిల్లాడు......" అని గిరుక్కున వెళ్ళిపో యింది.

అంతా నిశ్శబ్దం...కాలం పరుగెడు తోంది. మామగారు ఒక్క గజం స్థలంలో విసురుగా నడక సాగించేరు. ఆయన కళ్ళకి కూడా చెమటపడుతోంది...

పిల్లాడు - ఏడవ లేదు—

ఆయన గొంతుకూర్చుండిపోయాడు. రెండు చేతులతోటీ చెవలనూ తలకాయనూ నవరించుకోసాగేడు...

"పోనీ-లే...అమ్మాయి??" అనిమాత్రం ఒకసారి అన్నాడు కాబోలు...

ఏమో - కీచుమని లోపలనుంచి ఏదో ధ్వని వచ్చింది. ఎలక పిలిచినట్లయింది - గాలిలోంచి...

ఏదో పెద్దబరువు తీరినట్లయింది నాకు. మామగారి ముఖంలో రక్తం కదిలింది. లేస్తూ ముసిలాయనకేసి చూశారు. ఆయన భగవంతుడి కోసమన్నట్లు ఒక్క సాను భూతి దరహాస రేఖ చదివించుకున్నాడు. ఆయన మనసుకూడా పాపం కుదుటబడింది.

ఇప్పుడు స్మృతికి వచ్చింది కాబోలు, మామగారు గడియారం కేసి దృష్టిపోనిచ్చి, ముసిలాయనతో కలిసి కూడికలూ తీసి వేతలూ కొంతసేపు చేశారు.

నాకేసి తిరిగి అన్నారు మామగారు:

"వాళ్లెన్ని మందులు వాడేది...మన తెలుగు మాత్రలు కొన్ని పడితీరాలి... ముందు ముందు పిల్ల శరీరానికి మంచిది..."

ఒక మూల్గుమాత్రం నానించి జవాబు.

"కనీసం ఒక్క పడేనా పడాలి—"

"ఏం మాత్రలు?"

"సూతికా భరణం అని—"

"ఓహో—!"




అద్దంలో

మీ రూపం!

మీ చర్మాన్ని మీ రూపాన్ని రక్షించి కాపాడుకోవటం అవసరం. "హాజిలైన్" "Hazeline" సాధనములు సౌందర్య పోషణకు అత్యుత్తమమైనవని బుద్ధిశాలులగు బాలికలకు తెలియును. ఇవి మీ చర్మమును మిక్కిలి శుభ్రంగాను మీ ముఖవర్చస్సును వావాటికీ ప్రస్ఫుటంగాను ఉంచుతాయి.



☆ "హాజిలైన్ స్నో" ట్రేడ్ మార్కు గల "HAZELINE" Snow" Trade Mark అట్టి యౌవన ముఖ వర్చస్సుకై వాడండి. ఇది పొగమంచుగా చర్మానికి అంటిపెట్టుకుని వుండి, దానిని మృదువుగాను, తెల్లగాను, ఉజ్వల కాంతియుతంగాను, ఉంచుతుంది.

☆ "హాజిలైన్" బ్రాండ్ క్రీమ్ 'HAZELINE' Brand Cream అత్యద్భుతంగా చర్మానికి హాయిని గూర్చుతుంది. ఇది బీటలువారిన, బిరుసెక్కిన, సున్నితమైన చర్మాన్ని సంరక్షిస్తుంది. 'హాజిలైన్' బ్రాండ్ క్రీమ్‌తో 'HAZELINE' Brand Cream మీ చర్మాన్ని నాజూకుగాను, మృదువుగాను, సొంపుగాను ఉంచుకోవండి.

బరోస్_వెల్‌కమ్ అండ్ కో. (ఇండియా) లిమిటెడ్. బొంబాయి.

# ★ సూతికా ప్రకరణం

"సూతికా వ్యవహారాలలో - అంటే ప్రసూతి బాధవలన, తదితర కొన్ని దోషాల వలనా వచ్చే అన్నింటికి ఒకే వజ్రాయుధం..."

ఆయనేదో ఇంకా ఉపన్యసిస్తోనే వున్నాడు.

నేనంతా వింటున్నానని చెప్పలేను. ఈ పేరు నాకుకూడా పరిచయమైనదిలాగే వుంది. మా తాతయ్య చెప్పగా విన్నానో లేక ఏ కేట్లాగులో నన్నా చూశానో.

"అవి తెప్పించేరా" అని మాత్రం అనగలిగేను.

"మూడురోజులయింది- దగ్గరేవున్నాయి. మీ అమ్మగారు రాగానే ఇస్తారు—"

ఎవరో ఒక సానుభూతి పేరంటాలు వరండాలోకి వచ్చి నన్ను చూస్తూ నిలిచింది ఏదో కాస్తసేపు తనలో తను మాట్లాడుకుంది...

"ఇంతకీ చాలా అదృష్టవంతులు బాయనా! కొన్ని మొత్తంమీద చాలా సజావుగా అయింది!"

పాపం! ఈవిడ తొలికాన్పు అమ్మాయి ఎవరో ఇంకా బాధపడుతోంది కాబోలు—

"పిల్లాడు ఒక్కడుగా వున్నాడు. చాలా సేపు ఏడవలేదు నాయనా. డాక్టరమ్మ ప్రాణంపోసింది. ఇలా తల్లిని నర్సులి కప్పగించి పిల్లాణ్ణి కాళ్లుపట్టుకుని నీళ్లబేసినలో బోర్లా పారేసింది. పిర్రలమీద టపటపా బాదింది. గిరగిర తిప్పేస్తూ అంతెత్తుని గాల్లో ఎగరేసింది. అప్పటికి ఒక్కసారి కేమన్నాడు. నల్లగా పుట్టిన పిల్లాడు మెల్ల మెల్లగా ఎర్రపడి పనసపండులా అయ్యేడు"—

ఈమె మాటలకు నిదర్శనంగా లోపల ఎక్కడనించో ఒక దంటిపిల్లవాడి రాగాలాపన హృదయానందకరంగావినవచ్చింది.

ఆవిడ పురాణం చెపుతూనేవుంది, నామ గాగుకూడా ఒక మంచిశ్రోత. "పిల్లాడెంతకీ ఏడవకబోయేసరికి, ఆ పిల్ల, అంత బాధా మరిచిపోయి "ఇంకా ఏడవడేమండీ డాక్టరుగారూ!" అంది!.. డాక్టరు నవ్వుతో, ఒకవంక పిల్లాడితో అవస్థపడుతూనే, 'అబ్బ! అప్పుడే ఎంత ఏమకారం వచ్చింది! ఇంతసేపు నిన్నేడిపించాడా— ఒక్కక్షణం ఆగు ముద్దు పెట్టుకుందువుగాని-' అంది..."

మా మామగారడిగిన ఒక సామాన్యమైన ప్రశ్నకు, ఆమె తన్మయరసానుభూతినుంచీ ఒక్కసారి ఆసుపత్రిలోకానికి దిగజారి . "ఆ రెండో అమ్మాయికి అప్పుడే మగుడొచ్చే కళలు లేవంది. పాపం.. పెద్ద డాక్టరుగారి దగ్గిర్నుంచీ ఆపత్రియపడుతున్నారు." అంటూ ఏదో రాజకీయ రహస్యం వెల్లడిస్తున్నట్లు అతి మెల్లగా చెప్పింది. "ఇంక మా మరదలు విషయమంటారా? టైము రాలేదు ఇంకో రెండు మూడురోజులు బాధపడాలి.. పురుళ్ళ వ్యవహారంలో ఆ పరమేశ్వరుడి దయవుండాలండి" అంటూ తను వ్యక్తిగత స్థితికూడా కొంత చదివించుకొని తెర పక్కలకి తొలగిపోతోంది.

ఈవిడ ఉపన్యాసంలోని రెండో భాగం మామగారు వినలేదు ముసలాయనకు —ఒక ముందు పందు అవసరంకొచ్చిన సైతిక శక్తిని యథాశక్తిని ఇమ్ముడుచేసుకోవడం— ప్రయత్నిస్తున్నట్టున్నారు.

నా శరీరం తేలికపడిపోయింది ఆవేదన, బాధ అన్నీ అయిపోవడంవలన ఒకవంక నిద్రనీరసం వస్తున్నా తెలిపేస్తున్నా —అలా ఇటూ పచారుచేస్తున్నాను

ఈ వరండాకూడా ఇంక రకరకాల మనుష్యులతో నిండిపోయి తన ఏ కొంత వాస్తవత్వాన్ని పోగొట్టుకుంటుంది. నాకు దీనితో ఈ ఒక్క అర్ధరాత్రి బాదరాయణ సంబంధం ఎందుచేతనుకు వచ్చిందో.

ఇంతసేపు నన్ను భరించిన కుర్చీని కృతజ్ఞతతోనూ సంతృప్తితోనూ పక్కకురించి మామగారికేసి నడవబోతున్నాను. ఆయనే నావంక వస్తున్నారు—ఆ ముసిలాయన, మామగారినుంచి సంక్రమింప జేసుకున్న యోగాభ్యాసం ప్రారంభిస్తున్నాగు. పాపం! ఇక ఆయన వంతు—

సహకార సానుభూతులు లేని ప్రగతి బాధను అనుభవించడానికి!

ఇంతలోనూ—

తెల్లవారగట్ల కనపడిన మురళి నవ్వు చిరునవ్వు ముఖంతో మా పేపు వస్తూ కనపడింది నిరెండవ కిరణాలు ఆమె తెల్లటి 'యూని ఫారం' మీదా ముడతలుపడిన నల్లటి ముఖం మీదా కవిత్వ సౌందర్యాన్ని ప్రసాదిస్తున్నాయి.


## నారసింహ లేహ్యము




బంగారు చేర్చబడినది మేహము, నిస్త్రాణ, నిస్సత్తువ, నష్టవద్యమును హరించి బలమును, కాంతిని, వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము—

20 తులా ఎబ్బి రు. 3-4-0 పోస్టేజి 15 అ.

పి. సి. ఏ. &కంపెని. "ఆయుర్వేదసమాజం" పెరిదేపి- నెల్లూరు జిల్లా.


భార్య: అద్దంజారి, క్రింద పడి పగిలిపోయిందండీ. ఏడేళ్లు అష్టకష్టాలు పడవలసి వస్తుంది గదా అని విచారంగా ఉంది.

భర్త: నాన్సెన్స్! ఇదంతా అబద్ధం. ఒకావిడ వెనక ఇల్లానే అద్దం బద్దలుకొట్టి అనుకుంది. కాని ఏడేళ్లూ ఎంతమాత్రంకష్ట పడలేదు.

భార్య: మరి!

భర్త: మూడో ఏడు సునాయాసంగా కాలధర్మం చేసింది.

యం. వి. సీతాపతిరావు, బందరు

భక్తి ప్రపత్తులతో, కృతజ్ఞతతో వినయాది సంపత్తులతో నేను మామగారూ ఆమెను పలకరించటం ప్రారంభించేము.

"ఆమె ఇద్దర్ని మాకిచ్చి, నా యిద్దరిముఖ్య హంసే చూడకుండ వెళ్లి, బల్లమీద యోగ నిద్రలోకి పడ్డ ముసిలాయన్ని తేరిపారచూస్తోంది

"తాతగారూ! మీకు మనవడు పుట్టేడు. ... మూడున్నర - 6-14 నిమిషా లయింది. తల్లీ పిల్లాడూ హాయిగా వున్నారు. పురుడు చాలా సజావుగా అయింది—"

అంటె, నావంక తిరిగింది.

"మళ్లీ పది నిమిషాలవించి నెప్పులు ప్రారంభమయ్యేయి. ఇంకో అరగంట పట్టొచ్చు కొన్ని జాగ్రత్తగానే జరగొచ్చు - అధైర్యపడకండి."

మేమిద్దరం స్తంభాలయ్యాము. ఒక ర్కొకరం కూడా చూసుకోలేదు.

కలియుగం ప్రథమ పాదం గడచి ద్వితీయ పాదంలో అడుగుపెట్టింది.

"మనవాళ్ళమే అనుకున్నాం" అని ఏ మూడు కంటికి ఎవర్నీ నిందించబోతున్నట్లు ప్రవచించిన మామగారి సంకల్పం—"

విశేషంగా ఒకరి జంట స్థలంలో అలా ఇలా తిరుగుతూ ప్రారంభించేను:

"నర్సుగారూ! ఓ రెండు మాత్ర లిటు ఇప్పించండి ఇంక పడలేను ఇది అంతకన్న అంతకన్న పాడిగింపబడుతోంది... కాళ్లలో సత్తా పోతోంది అలా చూస్తారేం? వజ్రాయుధం.. రెండు మాత్రలు సూతికాభరణం .." ★